Reg. No. M. 3152.

9-2-51 శుక్రవారం

ESTD. 1930

# జమీన్ రైతు

THE 'ZAMIN RYOT' ANDHRA KISAN WEEKLY

3 అణాలు

మేనేజింగ్ ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

| సంపుటి 23 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 6 |
| --- | --- | --- |

## హైదరాబాద్‌లో సంస్థాన మంత్రి గోపాలస్వామి

★

కొత్త స్టేట్ మంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఇక్కడ పాదంపెట్టగానే, కమ్యూనిస్టు పార్టీమీద నిషేధం తొలగింపు ప్రశ్న పత్రికాముఖంగా వెల్వడింది. కథలేనిది పాగలేదుగనక కథ ఎక్కడున్నదీ అని ఎంత శోధించినా ఈ స్టేట్‌లో కన్పించలేదు. మంత్రివర్యుడు రాగానే నల్లగొండకు ప్రయాణమై, వరంగల్ వరకే వెళ్లి తిరిగివచ్చాడు.

ఆ కథ ఢిల్లీలో పుట్టిందనీ, తమపార్టీ పాలసీని మార్చుకుంటామని క. పార్టీ నాయకులు ప్రధానమంత్రిగారికి తెరవెనుక తెలియజేసి వుంటారని కొందరి ఊహ.

స్టేట్ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో, ఆపార్టీ దుశ్చర్యలు మానకపోతే దానిమీద నిషేధం తొలగదని గట్టిగా మంత్రివర్యుడు ప్రకటించెను.

ఈనాడు నిషేధంలేని రాష్ట్రాలలో ఆ పార్టీస్థితి ఈ స్టేట్‌లోకంటె శోభస్కరంగాలేదు. అందుచేత అసలా పార్టీ పద్ధతిమారితే, అప్పుడు నిషేధం, గిషేధం అన్నీ పోగలవు.

—మా. ప్ర.

# ఆంధ్రకాంగ్రెస్ నిర్మాణంలో సామరస్య ప్రయత్నం- రంగాగారు పూనుకున్నారు, ఇక గోపాలరెడ్డిగారు దోహదమిస్తారా?....

## మద్రాసులో జరిగే మంత్రివర్గీయుల సమావేశంలోగాని ఏవిషయం తేలదట

ఆంధ్ర కాంగ్రెసు ఎన్నికలు పూర్తయి ప్రదేశ్ కమిటీ అధ్యక్ష కార్యవర్గపు ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఊహాగానం హెచ్చుగా కనిపిస్తుంది. ఏది ఏమయినా కళా వెంకట్రావుగారు గురువారంనాడు మద్రాసువచ్చి బలాబలాలను నిగ్గదీసుకొని పరీక్షించుకొనే వరకు మంత్రివర్గీయుల తరఫున అధ్యక్షస్థానానికి అభ్యర్థి ఎవరో తేల్చి చెప్పడం చాలా కష్టం. ఈ విషయంలో గతవారం కన్న యిప్పుడు పరిస్థితులు స్పష్టమయిన ఆకారాన్ని దేనినీ పొందలేదు.

* * *

కళా వర్గీయ ఏలాగయినా మెజారిటీని సంపాదించుకోగలమంటే మిగతా కార్యక్రమమంతా ఒక మార్గానపోతుంది. కాదు అనుకుంటే యింకో



"పాంసగానం" కు అగ్ని పరీక్షా?...

వుంటారట. అంటే ఇప్పటివరకు ఎన్నికయిన సభ్యుల్లో నిస్సందేహంగా మెజారిటీ 10 వోట్లతో వుంటుందట. ఎంతవరకు యీ లెక్కలు నమ్మగలమో అర్థం కావటంలేదు. రాష్ట్ర కాంగ్రెసు వర్గమునకు చెందినవారిలో కొందరు స్థిమితములేని వారున్నారనే విషయం అంగీకరించవచ్చును. పెద్ద మెజారిటీ గలదని తమ అనుచరవర్గంలో ప్రచారం కోసం, వారిలో ఆత్మ విశ్వాసం కలిగించి నైతికంగా సంఘటితపరచడానికి మాత్రం యీ లెక్కలను వారు చూపుతున్నారంటే నమ్మవచ్చునేమో. కాని యింత పెద్ద మెజారిటీ మంత్రివర్గీయులకు గలదంటే యిదికూడా ప్రచారానికి సంబంధించినదే నని నిష్కర్షగా చెప్పివేయవచ్చును.

* * *

అయితే మెజారిటీ వున్నట్టే కళావారు, కలిసి తోచినట్టయితే వారి అభ్యర్థి ఎవరు? ఎవ

## జమీన్ రైతు
### ప్రకటన రేట్లు హెచ్చింపు

పత్రికకు అత్యవసరమైన 'న్యూసుప్రింటు'కు కరువుసంభవించడము; దానిమూలంగా కంట్రోలువచ్చి ధరలు ఆకాశాన్నితాకడం అందరు ఎరిగిందే. అదీగాక పత్రికలకు అవసరమైన యితర పరికరాల ధరలుగూడా విపరీతంగా పెరిగిపొయ్యాయి. దానివల్ల, పత్రిక కయ్యే ఖర్చు భరించలేక. విధిలేక 1951 మార్చి మొదటివారంనుండి 'జమీన్ రైతు' ప్రకటనరేట్లను హెచ్చించక తప్పడంలేదు: 23 సంవత్సరాల సేవలో ఆంధ్రదేశంలోని ప్రతిపల్లెను తొంగిచూచే 'జమీన్ రైతు'లో ప్రకటన చేయడంవల్ల కలుగ గల ప్రయోజనాన్ని వేరుగాచెప్ప నవసరంలేదు. మా ప్రకటనదార్లు యీ క్రొత్తరేట్లను గమనించి, మునుపటి ఆదరాన్నే చూపగలరని ఆశిస్తున్నాము.

: క్రొత్త రేట్లు :

| | | | |
| --- | --- | --- | --- |
| పూర్తి పేజీ | .... | .... | 180—0—0 |
| ఒకకాలం యించి | ... | .... | 3—0—0 |
| మొదటిపేజీ ఒకకాలం యించి | .... | | 4—8—0 |
| సరుపు, ఆదనంగా ఒక రంగు యించి | | | 4—8—0 |

# పోటీకి, ఆశవుంటే సంజీవరెడ్డి లేకపోతే పళ్లంరాజు?

విధానం అవలంబించవలసి వస్తుంది. నిజానికి కళా యీ లెక్కలు వేయడంలో గట్టిచెయ్యి నిస్సందేహంగా. బయటకు దగాయించి, బూజరించడానికి లెక్కలు వేసి తిమ్మిని బమ్మి, బమ్మిని తిమ్మి ఎలా చేయగలడో ఆవిధంగానే తనవారిని, పైవారిని బంగారు కన్నెకట్టినట్టు లెక్కలు వేయగల సమర్థుడు. గత పర్యాయం పాటిల్ సలహాసంఘపు ఎన్నికలలో మేము, పెద్దవారిగా ఏ ఏ పరిస్థితులలో ఏవిధంగా ఓటు చేస్తారో చెప్పారు; కు, చలు తప్పకుండా జరిగినవే అవి. చెప్పవచ్చేదేమంటే ఆయన మద్రాసువచ్చి తనపార్టీకి ఓట్లు ఎన్నివస్తాయో నిర్ణయం చేసుకొనేవరకు యీ విషయం నిర్ధారణ చేయలేం.

* *

మంత్రివర్గ ప్రముఖులలో ఒకరి లెక్కల ప్రకారం వారిబలం కనీసం 80 వుండట. ఇదిగాక కొందరు రాష్ట్ర కాంగ్రెసు వర్గంవారు తిరగడానికి అవకాశం వుండట. ఇలాగ తిరిగేవారు 10 మందివరకూ ఎవరికి అవకాశాలు వున్నాయో గతవారంలో ప్రస్తావించబడినవి.

* * *

కాని యీవారం కొత్తపేరు వినబడుతున్నది. అది సంజీవరెడ్డిగారి పేరు. సంజీవరెడ్డిగారు పోటీ చేస్తే, యిది వరకు పోటీలుచేసిన అభ్యర్థులందరికంటే వయస్సులో చిన్నవారు అవుతాడనుకుంటా. కాని ఆ కారణంచేతగాదు. ఆయనను నిలబెట్టేది. ఎన్నికలు ప్రారంభమవుతాయన్న ముందునుండి రాష్ట్ర కాంగ్రెసుపై, రంగాగారిపై విమర్శలు విసరడానికి మంత్రివర్గం మరో ఆయనను ఉపయోగపరచుకుంటూ వచ్చింది. రాష్ట్ర కాంగ్రెసుపై ఆయన విమర్శలలో "పాంసగానం" విమర్శ ఒకటి. పేరు ఆయన అర్థ ప్రతిత్వము; ఈ "పాంసగానం" ఒక యిబ్బందికావచ్చు అందుచేత రాష్ట్ర కాంగ్రెసు వర్గమునకు కంటిలో ముల్లుప్రాయము కాగలదు.

* * *

— [illegible]

కోవూరుతాలూకా శాంతి మహాసభ

# అహర్నిశం అరాజకంలో మునిగితేలే మీరా మాకు శాంతిబోధజేసేది?

కోవూరుతాలూకా శాంతిమహాసభ కర్తలైన కమ్యూనిస్టు సోదరులకు —

జమీన్ రైతు యుద్ధప్రచారంచేస్తున్న దనా సోదరా, నీ ఫిర్యాదు! యుద్ధం ఎవరితో? నీమీద నైతే, జమీన్ రైతు యుద్ధం చేస్తున్నది. ఏనాడు నీవు ప్రజలమీద యుద్ధం సాగించావో, ఆ నాడే నీమీద దేశమంతా యుద్ధం ప్రకటించింది. దేశం తోబాటుగా జమీన్ రైతు నీ మీద యుద్ధం నాటి మొదలు నేటివరకూ సాగిస్తూవున్నది.

నీలో మార్పుకలిగితే, నీ తెలంగాణం, సాత్యాకాండ, లూటీ పద్ధతి, విధ్వంసక విధానం అంతమైతే, జమీన్ రైతు దాడికూడా ఆఖరు అవుతుంది.

నీ మీద మాకు కోపంలేదు. జాలికలుగుతున్నది. మీ మీద మాస్కో మాంత్రికుడు మచ్చుమందు చల్లినాడు. వాని వశీకరణతంత్రం మహాద్భుతమైనది. ఆ మాయలోపడి, నీవు కొట్టుకలాడుతున్నావు. నీకు పంది పందిగా, పంది పందిగా కన్పిస్తున్నది. నీదృష్టికే దోషం తగిలింది. నీవేమి చేయగలవు?

నీ చేత యీ గులామ్‌చేయించేవాని టక్కరితనం నీ వెరుగవు. తన జాతినీ, నీతినీ అమిత అనుకూలంగా దిద్దుకున్నాడు, నీకు మాత్రం అవి రెండూ లేకుండా చేశాడు.

తన దేశంమీదికి శత్రువులు దాడివెడలితే, ప్రజలను దేశంకోసం యుద్ధం(patriotic war) చేయమంటాడు. నిన్ను నీ దేశంలో ద్రోహిగా తయారుచేశాడు. నీ దేశ స్వాతంత్ర్య పోరాటంలోనే (1942)నిన్ను అథమాథముడైన ద్రోహిగా తయారుచేశాడు. (అంతకు మునుపు అతడే నిన్ను అందరికంటేముందు గుండంలోకి దుమికించాడు). అనగా తన రాజకీయానికి వీలుగా నిన్ను వరోగించుకున్నాడు.

చైనాలోని నీ సోదరుడు ఏ నాడూ దేశద్రోహం చేయలేదు. దేశంకోసం, ప్రజలకోసం తనకు ధర్మమని తోచిన మార్గాన్ని అవలంభించి, (రష్యా డైరెక్షన్‌తో నిమిత్తంలేకుండా) రాజ్యాన్ని చేబట్టినాడు. నీవూ, ఇండియాలోని నీ సోదరులు ఎప్పుడో ఒకప్పుడు పొరబాటునతప్ప, దేశద్రోహంచేయకుండా వుండలేకపోయినారు.

1930—32 ఉద్యమాలలో నీవు పాల్గొనలేదు. పైగా జాతీయ పతాకను కాళ్ళక్రిందవేసి, నెత్తిన రాళ్లు వేయించుకున్నావు!

బూర్జువా కాంగ్రెసులోకి, పిమ్మట ప్రవేశించి సంయుక్త సంఘటన నినాదాలు దిక్కులునిండేట్లు చేసి, గంగాళంనిండా పాలుపోసి, (ఎనిమిదేండ్లు కృషి చేసి). ఒడపట విషబిందువును అందులో వదలినావు.

స్వయం నిర్ణయ మాత్రానికి నూత్న నిర్వచనం చేసి దేశాన్ని 17 ముక్కలు చేయకున్నావే.

నేతాజీని నిందించినావు. నెహ్రూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, పామిడక్తు స్వయంగా బొంబై, చెన్నపట్నం, వల్లపల్లివరకూ వచ్చి, 1942 అపరాధానికీ, దరిమిలాన చేసిన అపరాధాలకూ క్షమాపణ చెప్పకుంటూ, నీచేత ప్రకటనలు చేయించి వెళ్లినాడు. ఆ నాలుగు రోజుల నాటకంలో నెహ్రూ ప్రభుత్వం జిందాబాద్ ఐపోయినది.

ఇంతలో ఏమయిందో ఏమో, కలకత్తా కాంగ్రెసు (కమ్యూనిస్టు కాంగ్రెసు) సమావేశం, విధ్వంసకవిధానం అమలుజరగడం సంభవించింది.

ఇట్టి చరిత్రగల నీవంటి సుప్రసిద్ధునిపై కరుణరసం జిలకరిస్తేనంటే, అది సాధ్యమే నా, నాయనా?

నీవు విధ్వంసక చర్యలు చేసినందుకు మాత్రమే కాదు మాకు విరోధం; ఇంకొక ప్రభుత్వానికి బానిసవై. నీవా పనులు చేస్తున్నావు.

నీ అంతట నీవు పెత్తనానికి వస్తే, అది తప్పని నీకు తెలియజెప్పి, నిన్ను మామూలు మానవలోకంలో మళ్ళీ కల్పుకోవచ్చును. తెర వెనకవున్న భాగవతుడు ఆడించినట్లుగా తైతక్క అని నీవంటూవుంటే, నీతో ఏమని వాదించగలము?

అందుచేత, నీవు విధ్వంసచర్యలు మానుకొన్నంతవరకూ, నీ మీద యుద్ధం జరిగేది జరిగేదే. నీవు ఎంత మొత్తుకున్నా లాభంలేదు.

అవన్నీ వుండనీగాని, అహర్నిశం అరాజకంలో మునిగి తేలే నీవా మాకు శాంతిబోధచేసేది? నీచేత నానా ఘంటాలవు పనులు చేయించే పెద్దమనుష్యులేనా శాంతికాములు?

—జమీన్ రైతు

---

## సవరణ

2—2—1951 తేది 'జమీన్ రైతు' 10.వ పేజీ, 2.వ కాలంలో అడ్వొకేటు ఆర్. వి. కృష్ణమూర్తి గారి ప్రకటనలో తనిగిరి O. S. 745 of 44 బదులు O. S. 746 of 44 అని చదువుకొవలెను.

—మేనేజరు – జ.రై.కు

---

## ధారాచికిత్స

### నా జొబ్బునొప్పినిగూడా పోగొట్టినది

నేను బ్లడ్‌ప్రెషర్ (రక్తపుపోటు) తో బాధపడుతుండి గత సెప్టెంబరులో డాక్టరు కె. నారాయణయ్యగారివద్ద ధా రా చి కి త్స పొందినానని తర్వాత రక్తపుపోటు బాధ పూర్తిగా నెమ్మదించినదనీ, వెనక తెలిపియున్నాను.

మరియొక విషయము తెలుపవలసిఉన్నది. 1950 ఫిబ్రవరినుండి సైటికాపెయిన్‌తో (జొబ్బునొప్పి) బాధపడుతూ, ఎన్ని యింజెక్షన్లు చేసినా ప్రయోజనం లేకుండావుంటుండినది. దానివల్ల పొత్తుగా నడువలేక బాధపడుతుండినాను. ధారాచికిత్స చేసిన రెండుమూడు మాసములకు ఆ బాధ పూర్తిగా నెమ్మదించినది. డాక్టరుగారికికూడా యీ విషయము తెలియదు. నిన్ననే వారితో చెప్పగా ఆశ్చర్యపడినారు.

—నెల్లూరు వెంకట్రామానాయుడు

---


ఆంధ్రదేశమందంతటా ఏడవ వారము

★ ★ ★

నెల్లూరు మణిటాకీసులో 4-వ వారం

సాధనావారి మహత్తర సాంఘికచిత్రం

★ సంసారం ★



దొరస్వామి • టి. దామోదరం
రంగస్వామి • బాలసరస్వతి
లక్ష్మిరాజ్యం • పుష్పలత
నాగేశ్వరరావు • రేలంగి
యన్. టి. రామారావు
మొదలగువారు నటించారు

*

దర్శకుడు : ప్రసాద్

*

నిర్మాతలు:
కె. వి. కృష్ణ
సి వి. రంగనాధదాస్

*

స్టూడియో:
వాహిని * శోభనాచల


Printer & Publisher N. Sreeramamurthy Zamin Ryoth Power Press, 170 Thipparajuvari St. Nellore.